

ఎమ్మెల్సీ కవితకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జాగృతి నాయకుడు ప్రమోద్

## ఎమ్మెల్సీ కవితను కలిసిన జాడే ప్రమోద్

ఆసిఫాబాద్ టౌన్,అక్టోబర్ 15:జిల్లా జాగృతి యూత్ కన్వీనర్ జాడే ప్రమోద్ తన పుట్టిన రోజున సందర్భంగా ఆదివారం తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితను ఆమె నివాసంలో మర్యాద పూర్వకం గా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత జిల్లా కన్వీనర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లాలో బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కెరమెరి, అక్టోబర్ 15: మండలంలో సోమవారం విద్యుత్ సరఫరాలో అంత రాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసిఫాబాద్‌లోని 132/33 కేవీ సబ్‌స్టేషన్, కెరమెరి ఫీడర్ లైన్‌లో మరమ్మతులు చేపడుతునందున్న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. మండలంలోని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



ఇందిరానగర్ కనకదుర్గాదేవి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఆసిఫాబాద్ టౌన్,అక్టోబర్ 15: దేవీ నవరాత్రి ఉత్సవాలు జిల్లా కేంద్రంలో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం ప్రారంభమై తొమ్మిది రోజులపాటు కొనసాగనున్న ఈ ఉత్సవాలకు జిల్లా కేంద్రంలోని పలు మం డపాలు అంగరంగ వైభవంగా ముస్తాబయ్యాయి.సాయినగర్‌లో కొలువు దీరిన దుర్గా దేవి అమ్మవారి మండపం వద్ద చేసిన అలంకరణ పలువురిని ఆకట్టు కుంది. ఆదివారం సాయంత్రం కాలనీలోని మహిళలు దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు.

రెబ్బెన, అక్టోబర్ 15: మండలంలో ఆదివారం శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధల నడుమ ప్రారంభమయ్యాయి. మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాలలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఇందిరానగర్ గ్రామంలో కొలువైన శ్రీ కనకదుర్గాదేవి స్వయంభూ మహంకాళి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు బాల త్రిపుర సుందరిదేవీగా భక్తులకు దర్శనం ఇచ్చారు. పూసల మహేశ్‌శాస్త్రి, ఆలయ అర్చకుడు దేవర వినోద్ అమ్మవారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## వాహనాల తనిఖీ



గోలేటి సీహెచ్‌పీ వద్ద పట్టుబడిన నగదును చూపుతున్న సీఐ అల్లం నరేందర్

రెబ్బెన, అక్టోబర్ 15: మండలంలోని గోలేటి సీహెచ్‌పీ వద్ద ఆదివారం సాయంత్రం రెబ్బెన పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు రెబ్బెన సీఐ అల్లం నరేందర్, ఎస్ఐ చంద్రశేఖర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తనా నియమావళి జిల్లాలో కట్టుదిట్టంగా అమలు అవుతుండడంతో ఎస్పీ ఆదేశాల మేరకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా నగదు, మద్యం, ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు 50వేల రూపాయల నగదు కంటే, ఎక్కువ మొత్తంలో బంగారం, ఇతర వస్తువులు తీసుకెళ్తే ఆధారాలు చూపాలని లేకపోతే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఆదివారం తనిఖీల్లో 51వేల రూపాయల నగదు పట్టుబడినట్లు తెలిపారు.

# బీఆర్ఎస్ సంబురాలు

- కోవ లక్ష్మికి బీఫాం అందజేయడంతో నాయకుల్లో ఆనందం
- పటాకులు పేల్చి మిఠాయిలు పంపిణీ



ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో పటాకులు పేల్చి సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు



రెబ్బెనలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 15: ఆసిఫాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోవలక్ష్మికి ఆదివారం సీఎం కేసీఆర్ బీఫాం అందజేయడంతో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. పేద ప్రజలకు ఆసరాగా ఉండే విధంగా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటించారని గుర్తు చేశారు. అంతకుముందు జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి ఇంటి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి కూడలి వద్ద టపాసులు పేల్చి , స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కోవలక్ష్మి తనయుడు కోవ సాయినాథ్, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు అహ్మద్ బిన్ అబ్దుల్లా , ఈదులవాడ సర్పంచ్ భీమేష్ , బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ నిసార్ , ఎండీ అహ్మద్, సీహెచ్ రవి, బలరాం నాయక్, సాయి శ్రావణ్, జాకీర్ , ఇస్లాం, జావిద్ , నజీర్, అమర్ బిన్ అ బ్దుల్లా , శంకర్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

● రెబ్బెన, అక్టోబర్ 15: మండల కేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మికి బీఫాంను సీఎం కేసీఆర్ అందించ డంతో మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబురాలు జరుపుకు న్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేముర్ల సంతోష్, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్ కుమార్, సర్పం చ్‌లు బొమ్మినేని అహల్యాదేవి, చెన్న సోమశేఖర్, బుర్స పోశమల్లు, ఎంపీటీసీ సంగం శ్రీని వాస్, పెసరి మధునయ్య, రైతు బంధు సమితి సమన్వయ సభ్యురాలు కుందారపు శంకరమ్మ, ఉపసర్పంచ్ మద్ది శ్రీనివాస్‌గౌడ్, కోఆప్షన్ మెంబర్ జెహిరుద్దీన్, నాయకులు ఉన్నారు.

● సిర్పూర్(యూ)అక్టోబర్15: సీఎం కేసీఆర్ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోవ లక్ష్మికి బీ ఫాం అందజేసిన సందర్భంగా మండలకేంద్రంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి, స్వీట్లు పంచి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తొడసం భాగ్యలక్ష్మి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తొడసం ధర్మారావు, నాయకులు భగవంతరావు తదితరులు పాల్గొన్నారు.

● జైనూర్,అక్టోబర్ 15: ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మికి సీఎం కేసీఆర్ బీఫాం ఇచ్చినందుకు మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు చౌరస్తా వద్ద పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ కనక యాదవ్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్‌లాల్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కుమ్ర భగవంతరావు, సర్పంచులు కుమ్ర శ్యామ్ రావు,మెస్రం పార్వతి లక్ష్మణ్,పెందూర్ లక్ష్మణ,ఉప సర్పంచ్ సమాధాన్, లక్ష్మణ్ పటేల్ పాల్గొన్నారు.

● లింగాపూర్,అక్టోబర్ 15: సీఎం కేసీఆర్ కోవ లక్ష్మికి బీఫాం అందజేసిన సందర్భంగా మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆత్మ రాం, బీఆర్ఎస్ నాయకులు జాదవ్ గణపతి,కిషన్, ప్రేమ్ కుమార్,విశాంబర్,రాహుల్,బాపురావు,ప్రేమ్‌సింగ్,గోవింద్,అంబాజీ,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

● తిర్యాణి,అక్టోబర్ 15: సీఎం కేసీఆర్ కోవలక్ష్మికి బీ ఫాం అందజేసిన సందర్భంగా మండలకేంద్రంలోని కుమ్రంభీం చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్,పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధు మండలాధ్యక్షుడు బొమ్మగోని శంకర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ముత్యం రాజయ్య,కిలిశెట్టి శంకరయ్య, వెంకటేశం,రాంచందర్, రమేశ్, బొడ్డురవి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# 108లో ఉద్ధవ్ పైలెట్ సేవలు అదుర్స్

- రోగులకు ఆపద్బాంధవు 108
- తెలంగాణ ప్రభుత్వ సేవలు భేష్

జైనూర్ అక్టోబర్ 15 : విపత్కర పరిస్థితిలో నేనున్నా.. అంటూ పేదలకు ధైర్యం,భరోసా కల్పిస్తున్న 108 వాహనం సేవలు గిరిజన ప్రాంతంలో అమోఘం. వ్యాధుల వ్యాప్తి చెందినా, రోడ్డు ప్రమాదాలు జరిగినా టక్కున గుర్తుకు వచ్చేది. 108 వాహనం. ఫోన్ చేయగానే వచ్చి రోగులను ఎప్పటికప్పుడు సమీప ఆసుపత్రికి తీసుకెళ్లడం ప్రథమ కర్తవ్యంగా పని చేస్తుంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 108 వాహనం గిరిజన ప్రాంత ప్రజలకు ఆపద్బాంధువుగా పని చేస్తుంది. కొద్ది సంవత్సరాల క్రితం ఏజెన్సీలోని జైనూరు, సిర్పూర్(యు), లింగాపూర్ తదితర మండలాల్లో వందలాది మంది 10 సంవత్సరాల క్రితం వింత వ్యాధులతో అల్లాడి పోవడమే కాకుండా అనేక మంది మృతి చెందారు. దీంతో అప్పటి ప్రభుత్వం 108 రోగుల ప్రయోజనార్థం ప్రవేశ పెట్టింది. ఇట్టి సదుపాయన్ని తెలంగాణ ప్రభుత్వం క్రమం తప్పకుండా అమలు చేస్తున్నది. 108 సదుపాయం అమలు అనంతరం గిరిజన ప్రాంతాల్లో వ్యాధులు మటుమాయ మయ్యాయి. వాగులు, వంకలు, అటవీ ప్రాంతాల్లోనూ నేడు 108 వాహనం శరవేగంగా దూసుకెళ్లి గ్రామీణ ప్రాంత రోగులకు అండగా నిలుస్తున్నది. దీంతో గ్రామాల్లో మునుపు ఉన్న భయం తొలగిపోయింది. అంతకు ముందు వ్యాధులు వచ్చాయంటే చాలు గ్రామీణ ప్రాంత ప్రజల్లో భయం నెల కొని ఉండేది. ఏక్షణాన ఏం జరుగుతుందోనని ఆరుపులు ,కేకలు ఉండేవి. 108 వాహనం రావడంతో క్రమంగా రోగులకు ఇబ్బందులు దూరమయ్యాయి. ప్రస్తుతం గ్రామాల్లో కడుపు నొప్పి ఉన్నా, తల నొప్పి వచ్చినా, క్రిమి కీటకాలు కాటు వేసినా, రోడ్డు ప్రమాదాలు జరిగినా తగు



108 లో ప్రసూతి అయిన మహిళ

సమాచారాన్ని అందుకుని ఇంటి ముంగిట కేవలం5, 10 నిమిషాల్లో 108 సంజీవని వచ్చి తీరుతున్నది. మారుమూల గ్రామాల ప్రజలు వ్యాధులపై ఇబ్బందులు పడకుండా, కష్టాలను ఎదుర్కొకుండా ఏర్పాటు చేసిన 108 వాహనంతో మండల వాసులకు మేలు కలిగింది. అయితే 108 లో పైలెట్ ఈఎంటీ, రోగితో సహ మరో ఇద్దరిని దవాఖానకు తీసుకెళ్తున్నారు. 108 వ్యవస్థ లేనప్పుడు రోగిని ఆసుపత్రికి తీసుకెళ్లాలంటే తెగ ఇబ్బందులు ఎదుర్కొవడం జరిగిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఇబ్బందులు తొలగిపోయాయని, గ్రామీణ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. అదేవిధంగా నేటి కాలంలో ప్రమాదకరంగా మారిన గుండెపోటు రోగులకు 108 ఎంతో ఉపయోగపడుతుంది. గుండెపోటు రోగులకు 108లో ఆక్సిజన్ సదుపాయం అందుబాటులో ఉన్నందున ప్రజలు ఊపిరి పిల్చుకుంటున్నారు. ఇదే కాకుండా ఇంతకు ముందు మహిళలు సాధారణంగా ఇంట్లోనే ప్రసూతి అయ్యేవారు. ఆర్ఎంపీ ద్వారా



అప్పటి కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న పైలెట్ ఉద్ధవ్

వైద్యం, భూతవైద్యంతో ప్రసూతి అయ్యేవారు. కానీ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 108 ద్వారా నూతనంగా వైద్యం అందించి బాధితులు ప్రభుత్వ దవాఖానల్లో ప్రసూతి అయ్యేలా సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. వారికి కేసీఆర్ కిట్ కూడా అందిస్తున్నారు. ఇందులో భాగంగా 108లో విధులు నిర్వర్తిస్తున్న పైలట్ అతి వేగంగా చాలా జాగ్రత్తగా వాహనం నడుపుతూ సదరు రోగులను సమయంలోపు దవాఖానకు చేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. దీంతో 108 పైలెట్లు లట్‌పటే ఉద్ధవ్, తదితరులను స్థానికులు అభినందిస్తున్నారు. అదేవిధంగా పైలెట్ ఉద్ధవ్ కలెక్టర్ ద్వారా ప్రశంసా పత్రంతో పాటు అవార్డు అందుకున్నారు. 108 వాహనం వచ్చిన తర్వాత రోగులకు ఇబ్బందులు దూరం కావడంతో మండల కేంద్రంలోని ఆసుపత్రిలో వైద్యం అతి సునాయసంగా లభిస్తుందని వారు పేర్కొంటున్నారు. ఏదేమైనా 108 వాహనానికి గ్రామీణ ప్రాంత ప్రజలు జేజేలు కొడుతున్నారు.